# సుపరిపాలనను ఆశీర్వదించండి



ఇచ్ఛాపురం,ఆగస్టు 18 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సుపరిపాలను ఆశీర్వదించాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మున్సిపాలిటీ పరిధి బెల్లుపడ 12, 13 వార్డుల సచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి మూడేళ్ల పాలనలో అందించిన పథకాల గురించి వివరించారు. సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్య లక్ష్మి, రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్‌చైర్మన్ నర్తు రామారావు, సీడ్ ఏపి చైర్మన్ సాడి శ్యాం ప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పోరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, వైస్‌చైర్‌పర్సన్‌లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, ఎంపిపి బోర పుష్ప, జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎంసి చైర్‌పర్సన్ చాట్ల సుజాత, పట్టణ పార్టీ అధ్యక్షులు కాళ్ల దేవరాజు, స్వచ్ఛభారత్ కార్పోరేషన్ డైరెక్టర్ కృష్ణ రౌళో, కంచిలి ఎంపిపి పైల దేవదాసురెడ్డి, చాట్ల తులసీదాస్‌రెడ్డి, నీలాపు ఢిల్లీ, బుడ్డెపు త్రినాథ్, నర్తు ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి : ఏపిఎం



ఆమదాలవలస, ఆగస్టు 18 ప్రభాతవార్త : గ్రామసంఘాలు, స్వయంశక్తి సంఘాల రికార్డుల నిర్వహణ సక్రమంగా, పారదర్శకంగా ఉండాలని వైఎస్సార్ క్రాంతి పథం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. దూసి గ్రామ సంఘంలో గల స్వయంశక్తి సంఘాల పుస్తక నిర్వహణ గురించి అవగాహన కల్పిస్తూ, ప్రతి సంఘం తప్పనిసరిగా సమావేశాలు నిర్వహించుకుని పంచసూత్రాలు పాటించాలని సూచించారు. సభ్యురాలు వారి ఖాతాలో పొదుపులు, అప్పులు సక్రమంగా ఉండాలని తెలిపారు. సంగ్రహ పట్టికలో సంఘం యొక్క ఇంటర్నల్ లెండింగ్ సంఘం తన పొదుపుల నుంచి సభ్యులకు అవసరం మేరకు ఇచ్చుకున్న అప్పుల వివరాలు పారదర్శకంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు ఆర్.జ్యోతి, విఓఎలు సువర్ణ, సునీత, క్లస్టర్ కోఆర్డినేటర్స్ రమణ, చంద్రరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నివాసంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



పాతపట్నం, ఆగస్టు 18 ప్రభాతవార్త : ఎమ్మెల్యే రెడ్డి శాంతి నివాసంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. అనంతరం వైసిపికి చెందిన ప్రజాప్రతినిధులకు, మీడియాకు ఎమ్మెల్యే రెడ్డి శాంతి మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు.

# వాటపాగు పంచాయతీ సెక్రటరీపై ఎంపిడిఒ ఆగ్రహం



పాలకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త : పాలకొండ మండలం వాటపాగు పంచాయతీ సెక్రటరీ బి.గోవిందరావుపై ఎంపిడిఒ డి.త్రినాధులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వాటపాగు సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి గోవిందరావుకు డిడిఒ పవర్సు వున్నా రెండు రోజుల పాటు విధులకు హాజరుకాకపోవడంపై ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కనీసం శెలవు పర్మిషన్ కూడా తీసుకోకపోవడంపై ఎంపిడిఒ అసహనం చెందారు. రెండు సచివాలయాల్లో ప్రాన్, ట్యాన్ పని పూర్తి కావడం లేదని గతంలో కూడా సంబంధిత కార్యదర్శికి హెచ్చరించానన్నారు. పనితీరు మార్చుకోకుంటే శాఖాపరమైన చర్యలు తీసుకుమంటామని తెలిపారు.

# భావనపాడు పోర్టుపై భూసర్వే వేగవంతం : తహశీల్దార్



సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త : భావనపాడు పోర్టుకు సంబంధించి ప్రభుత్వ భూసర్వే వేగవంతంగా జరుగుతుందని తహశీల్దార్ చలమయ్య తెలిపారు. గురువారం తనను కలిసిన విలేకర్లుతో ఆయన పోర్టు సర్వే వివరాలు తెలిపారు. ఇప్పటి వరకు ప్రభుత్వ భూములు వివరాలు, ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించామని చెప్పారు. అలాగే గత రెండు రోజులుగా ఉద్యానవన శాఖ అధికారులతో సంయుక్తంగా చెట్లుపై సర్వే చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి దాకా విష్ణుచక్రమం గ్రామం ఇంటి విలువలను గుర్తించామని త్వరలో మూలపేట గ్రామంలో కూడా సర్వే జరిపి గుర్తిస్తామని తహశీల్దార్ అన్నారు. ఈ పోర్టు పరిధిలోని గ్రామాల్లో ప్రభుత్వ భూములపై పూర్తిస్థాయి సర్వే జరిగిందని మిగిలిన ప్రైవేటు భూములు సర్వే త్వరితగతిన పూర్తి చేసి జిల్లా కలెక్టర్‌కు అందిస్తామని చెప్పారు. ఈ సర్వేలో మండల సర్వేయర్ బాలిరెడ్డి, విఆర్వో ప్రసాదరావు, హార్టికల్చర్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య

## – జెడ్‌పి చైర్మన్ పిరియా విజయసాయిరాజు



కవిటి,ఆగష్టు18 ప్రభాతవార్త : కార్పోరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్య అందించాలన్నది సీఎం జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని జెడ్‌పి చైర్మన్ పిరియా విజయసాయిరాజులు అన్నారు. ఈమేరకు గురువారం మండలం కపాస్కుద్ది పంచాయితీ ముత్యాలపేట జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల అలానే కపాస్కుద్ది ప్రాధమికోన్నత పాఠశాలలో సుమారు కోటిరూపాయిల వ్యయంలో వివిద అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసారు. ఈ సందర్భముగా జెడ్‌ఫి చైర్మన్ విజయమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో విధ్యాబివృద్ధే ధ్యేయం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విశేషం కృషిచేస్తూ కోట్లాదిరూపాయిలు వెచ్చిస్తున్నారన్నారు. ప్రైవేట్ పాఠశాలకు ధీగా ప్రభుత్వ విద్యను అందించడమే ధ్యేయంగా ముందుకు వెళతున్నట్లు ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు, సిడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపిపి కడియాల పద్మ, మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, సర్పంచ్ కాయిపల్లి దమయంతి భీమషేను. ఎంపిటిసి తడక పార్వతి, మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్, మాజీ పిఎసిఎస్ అద్యక్షులు పులకల శ్రీరాములు, ఎంపిడిఒ సూర్యనారాయణ, ఎంఇఒ ధనుంజయ మజ్జి, నేతలు పాతిన చంద్ర శేఖర్, పాతిన వెంకటరావు, ఎలమంచి నీలయ్య, బతకల బాస్కరరావు, సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను అరికట్టాలి

ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త : దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని అంబేద్కర్ ఇండియా మిషన్ ఇచ్ఛాపురం ఇన్‌చార్జ్, తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ నాయకులు దడ్డ గిరీష్ కోరారు. రాజస్థాన్‌లో 3వ తరగతి దళిత విద్యార్థి దాహం తీర్చుకునేందుకు నీటి కుండను తాకాడని స్కూల్ టీచర్ అత్యంత దారుణంగా హింసించారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు.

# అర్ధరాత్రి వరకు రెవెన్యూ అధికారులను విచారించిన 'ఎసిబి'



కొత్తూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త : లంచం కేసులో పట్టుబడిన విఆర్వో తొత్తడి సోమేశ్వరరావు కేసులో కొత్తూరు ఎమ్మార్వో పి.బాల, డిప్యూటీ తహశీల్దార్ కె.బాలకృష్ణ, కంప్యూటర్ ఆపరేటర్ జగపతిబాబులను ఎసిబి డిఎస్పీ రమణమూర్తి బుధవారం అర్ధరాత్రి వరకు విచారణ జరిపినట్లు తెలిసింది. పొన్నుటూరు విఆర్వో సోమేశ్వరరావు అదేగ్రామానికి చెందిన బెవర శ్రీదేవి భూముల మ్యుటేషన్‌కు లంచం తీసుకుంటూ పట్టుబడిన సంఘటనలో వీరిని విచారించారు. నిందితుడు ఇచ్చిన వాంగ్మూలం మేరకు వీరి ముగ్గురిని విచారించారు. తన భర్త కృష్ణారావు పేరున ఉన్న భుములను మ్యుటేషన్ చేసి ఇ-పాస్ పుస్తకాలు మార్చాలని ఈ క్రమంలో మీసేవలో నమోదు చేసి రెండు సంవత్సరాలు గడిచినా నేటి వరకు ఈపాస్ పుస్తకాలు మార్పు చేసిన దాఖలాలు లేవు. ఇదే విషయమై ఆమె రెవెన్యూ అధికారులు చుట్టు తిరుగుతున్నా పట్టించుకోకపోవడంతో పాటు విఆర్వో లంచం డిమాండ్ చేయడం జరిగింది. ఏమి చేయాలో పాలుపోక చివరకు ఆమె ఎసిబి అధికారులను ఆశ్రయించింది. ఇందుకు సంబంధించిన రికార్డులు ఎసిబి డిఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. 2019లో రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాకు రెండు తహశీల్దార్ల కార్యాలయాలపై ఎసిబి దాడులు చేయాలని ఆ శాఖ నిర్ణయించినప్పుడు శ్రీకాకుళం జిల్లాలో కొత్తూరు, ఎచ్చెర్ల తహశీల్దార్ కార్యాలయాలపై దాడులు చేయాలని నిర్ణయించి, ఆ కార్యాలయాలపై ఆకస్మిక దాడి చేసి సుమారు పది గంటల పాటు తనిఖీలు నిర్వహించారు. 2019 సెప్టెంబర్ 17 ఇదే కార్యాలయంలో ఎసిబి దాడులు జరిపి గిరిజన మహిళా రైతు సవర సాయమ్మ నుంచి 20వేల రూపాయలు డిమాండ్ చేసి అడ్వాన్స్‌ను ఆనాడు విధుల్లో ఉన్న విఆర్వో మదన్‌మోహన్ లంచం తీసుకుంటుండగా ఎసిబి మాటు వేసి పట్టుకుని కేసు నమోదు చేశారు. ఆ తర్వాత పొన్నుటూరు సంఘటన సంచలనం సృష్టించింది.

# నాడు-నేడు పనులు వేగవంతం చేయాలి



వీరఘట్టం, ఆగస్టు 18 ప్రభాతవార్త : వీరఘట్టం మండలంలోని రెండవ విడత కింద ఎంపికైన పాఠశాలల్లో నాడు నేడు పనులను వేగవంతం చేయాలని మండల విద్యాశాఖ అధికారి జామి నారాయణస్వామి, ప్రధానోపాధ్యాయులు ఇంజనీరింగ్ సహాయకులకు ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. నాణ్యమైన పనులు చేపట్టాలన్నారు. పనులు జరిగినప్పుడు ఇంజనీరింగ్ సహాయకులు పర్యవేక్షించాలని ఆదేశించారు. బిల్లుల చెల్లింపులో ఎప్పటికప్పుడు రికార్డు నమోదు చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల్లో పురోగతి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిటివాడ, నీలానగరం, కంబరవలస, తెట్టంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రత్నాకరరావు, జి.రవిప్రసాద్, వి.భాస్కరరావు, ఎంపియుపి, ఎంపిపి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ సహాయకులు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# పెద్దతుంగాంలో డ్రోన్ సర్వే ప్రారంభం



సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త : సంతబొమ్మాళి మండలం, పెద్ద తుంగాం గ్రామంలో గురువారం డ్రోన్ ద్వారా భూసర్వే జరిగింది. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్షణ పథకంలో భాగంగా సర్వే నిర్వహించారు. చిన్న తుంగాం పంచాయతీ సర్పంచ్ శిమ్మ గోవిందరావు సర్వే కార్యక్రమాన్ని భూమిపూజ చేసి ప్రారంభించారు. అనంతరం రీసర్వే కోసం వినియోగించే పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఆఫ్ ఇండియా బృందం సభ్యులు మాట్లాడుతూ టెక్నాలజీ సర్వేతో భూమి హద్దులను ఖచ్చితంగా గుర్తించవచ్చన్నారు. శాటిలైట్ చిత్రాల ద్వారా అక్షాంశాలు, రేఖాంశాలు గుర్తింపు వలన భవిష్యత్తులో ఎవరైనా హద్దులు తొలగిస్తే సులభంగా గుర్తించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా ఇన్‌చార్జ్ తంగి బాబూరావు, పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, విఆర్వో కె.అన్నయ్య, పంచాయతీ కార్యదర్శులు శ్రీను, రాందాస్, జి.విజయ్‌కుమార్, డిజిటల్ అసిస్టెంట్ అమ్మత రాంబాబు, సర్వేయర్లు రవి, త్రిమూర్తి, అనిత, సర్వే ఆఫ్ ఇండియా బృందం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రవీంద్రభారతి పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలు



పాలకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త : పాలకొండ పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలు పాఠశాల యాజమాన్యం ఘనంగా నిర్వహించింది. కార్యక్రమంలో చిన్నారులు చిలిపి క్రిష్ణుడు, రాధమ్మ, గోపికల వివిధ వేషధారణలతో చూపరులను ఆకట్టుకు న్నారు. పాఠశాలలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి వేడుక జరుపుకున్నారు. పిల్లలు ఆటపాటలతో ఎంతగానో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నేతింటి శ్యామ సుందరరావు కృష్ణుని జననం, ప్రాముఖ్యతను పిల్లలకు తెలిపారు. క్రిష్ణాష్టమి సందర్భంగా అలరించే ఉట్టి కొట్టే ఆటను కూడా నిర్వహించారు. కార్యక్రమంలో డీన్ ఎస్.నాగరాజు, డిఐ సిహెచ్ శ్రీనివాసరావు, జోనల్ ఇన్‌చార్జి వెంకటేష్‌నాయుడు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# డిసిఎంఎస్ అభివృద్ధే లక్ష్యం : డిసిఎంఎస్ చైర్మన్



వీరఘట్టం, ఆగస్టు 18 ప్రభాతవార్త : జిల్లాలో డిసిఎంఎస్ సంస్థ అభివృద్ధే లక్ష్యమని, ఆ దిశలోనే కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేశామని డిసిఎంఎస్ చైర్మన్ చల్ల సుగుణా దేవరాజ్ అన్నారు. గురువారం వీరఘట్టంలోని గొడౌన్‌లను పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. జిల్లాలో వీరఘట్టంతో పాటు హిరమండలం, పాలకొండ, పాతపట్నం, మెళియాపుట్టి, చాపర, టెక్కలి, పొందూరు, రణస్థలం, అరసవిల్లి, నరసన్నపేట, శ్రీకాకుళంలోని కత్తెర వీధిలో సుమారు 20 ఎకరాలలో తమ సంస్థకు ఆస్తులున్నాయని అన్నారు. ఈ ఆస్తులను పరిరక్షించడమే కాకుండా సంస్థకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామని అన్నారు. కొన్ని చోట్ల తమ సంస్థ ఆస్తులను కబ్జా చేయడం కూడా జరిగిందని, అయితే వాటిని కోర్టు ద్వారా పరిరక్షించుకోవడం జరుగుతుందన్నారు. అరసవిల్లి, పాలకొండలలో తమ సంస్థకు చెందిన స్థలాల్లో హెచ్‌పిసిఎల్ పెట్రోల్ బంకులను లీజురూపంలో ఏర్పాటు చేసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. ఈయనతోపాటు బిజినెస్ మేనేజర్లు పొందర లక్ష్మణరావు, గ్రేడ్ 2 బిఎం మార్పు జగ్గునాయుడు, స్టాఫ్ అసిస్టెంట్ ప్రసాదరావు తదితరులు ఉన్నారు.

# రవీంద్రభారతిలో కృష్ణాష్టమి వేడుకలు



ఇచ్ఛాపురం, ఆగస్టు 18 ప్రభాతవార్త : స్థానికరవీంద్రభారతి స్కూల్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు నిర్వహిం చారు. విద్యార్థులంతా శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో హాజరయ్యారు. ఉట్ల సంబరం నిర్వహించారు. హెచ్‌ఎం జి.కె.నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన గీతాలాపనలు, నృత్యాలు అలరించాయి. పాఠశాల డీన్ నాగరాజు అభినందించారు.


శ్రీకాకుళం వార్త 25

శుక్రవారం 19 ఆగస్టు 2022


# సగం శాఖలకే పరిమితమైన సర్వసభ్య సమావేశం



జలుమూరు, ఆగస్టు 18 ప్రభాతవార్త : స్థానికమండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపిపి వానగోపి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు, సగం శాఖలపై సమీక్ష నిర్వహించడం ఎంత వరకు సమంజమని వాపోయారు. ముందుగా వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలపై ఎఓ కె.సురేష్ ఈ-క్రాప్ వలన ప్రయోజనాలు గురించి తెలియజేసి ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఈక్రాప్ చేయించుకోవాలన్నారు. పశుసంవర్ధకశాఖ, వైద్య, ఆరోగ్య శాఖ, విద్యాశాఖ, గృహ నిర్మాణశాఖ, వంశధార నీటిపారుదల శాఖ, మైనర్ ఇరిగేషన్ శాఖ, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, స్త్రీ శిశు సంక్షేమ మరియు ఐసిడిఎస్ పథకాలపై వెలుగు కార్యక్రమాలపై సమీక్షలు జరిగాయి. మిగతా శాఖలపై సమీక్ష జరగలేదని నాయకులు తెలిపారు. గృహనిర్మాణశాఖ డిఇ అప్పారావు మాట్లాడుతూ మండలానికి 2533 ఇళ్లు మంజూరు చేసినట్లు తెలిపారు. సుబ్రహ్మణ్యపురం, శ్రీముఖలింగం సర్పంచ్‌లు కూన రమణ మా పంచాయతీకి 33, ఎన్.సతీష్ 45 ఇళ్లకు బిల్లులు ఇప్పటి వరకు కాలేదని డిఇని ప్రశ్నించారు. ఇప్పటి వరకు మూడు సమావేశాలలో ప్రశ్నించడమే తప్పా మీరు మా లబ్ధిదారులకు బిల్లు చెల్లించక పోవడానికి కారణం తెలపాలని సుబ్రమణ్యపురం సర్పంచ్ అడిగారు. రాయిపాడు సర్పంచ్ ప్రతినిధి బోర సింహాచలం అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించకపోవుటకు కారణం తెలపమని అడిగారు. ఈ సమావేశంలో ఎడిషనల్ ఇన్‌చార్జ్ ఎంపిడిఓగా గరిమెళ్ల వెంకటరవికుమార్, వైస్ ఎంపిపిలు తంగి మురళీ కృష్ణ, నాగరత్నం, ప్రత్యేక సలహాదారు పైడి విఠల్, అల్లాడ, చల్లవానిపేట పిఎసిఎస్ అధ్యక్షులు పి.ముసలినాయుడు, పాగోటి రాజప్పలనాయుడు, తహశీల్దార్ బి.సత్యం, చల్ల కృష్ణ, పశువైద్యాధికారి సంతోష్‌కుమార్, బమ్మిడి మాధవరావు, విద్యుత్ శాఖ ఎఇ వెంకటేశ్వరరావు, గృహనిర్మాణశాఖ ఎఇ బి.గోపాలకృష్ణ, దాలయ్య, ఆర్ఐ సతీష్, ఎంపిటిసిలు బగ్గు రామకృష్ణ, కె.ప్రసాదరావు, బి.సుందరరావు, పొన్నాడ భారతి, రావాడ చందనబాబు, సర్పంచ్‌లు బగ్గు గౌతం, బి.శ్రీనివాసరావు, నేతాజీ, బగ్గు గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# జీవో 117 రద్దు చేసి ప్రాథమిక విద్యారంగం పటిష్టపరచాలి



పాలకొండ, ఆగస్టు 18 ప్రభాతవార్త : 117 జీవోను రద్దు చేసి ప్రాథమిక విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, అన్ని రకాల యాప్‌లు వినియోగించడానికి ప్రతి పాఠశాలకు ప్రభుత్వమే నాణ్యమైన డివైస్‌ను ఇవ్వాలని కోరుతూ ఎపిటిఎఫ్, ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. గురువారం పాలకొండ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో భోజన విరామంలో పలు డిమాండ్లతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ మండల కార్యదర్శి మరడాన సంపత్‌కుమార్, హెచ్‌ఎం అసోసియేషన్ నాయకులు జామి రవిలు మాట్లాడుతూ మూడు, నాలుగు, ఐదు తరగతుల విలీనాన్ని నిలుపుదల చేయాలన్నారు. పాఠశాలల్లో భోధన సమయాన్ని హరిస్తున్న ఐఎంఎంఎస్ యాప్ జెవికె యాప్, స్టూడెంట్ అటెండెన్స్ యాప్, ఎపి టెల్స్ యాప్, మ్యాప్స్ దీక్ష యాప్‌లను ఒకే యాప్‌లోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు చిన్నారావు, ధర్మారావు, రమణమూర్తి, మల్లేశ్వరరావు, నారాయణరావు, వేణు, లోకేష్, గడ్డయ్య, విజయలక్ష్మి, లలిత, పార్వతమ్మ, నిర్మల, విద్యాలత, వెంకట్రావు పాల్గొన్నారు.

# లెవెల్ ప్లాంటేషన్లకు రక్షణ కంచె ఏర్పాటుచేయాలి



రేగిడి, ఆగస్టు 18 ప్రభాతవార్త : గ్రామాల్లో లెవెల్ ప్లాంటేషన్‌కి సంబంధించి పనులన్నీ పూర్తి చేసి రక్షణ కంచె ఏర్పాటు చేయాలని ఉపాధిహామీ పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారి సంకాబత్తుల హరినాథ్ సూచించారు. ఈ మేరకు గురువారం ఉపాధిహామీ పథకం కార్యాలయంలో టెక్నికల్ అసిస్టెంట్లు, గ్రామస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లెవెల్ ప్లాంటేషన్లు శతశాతం సంరక్షణ చేయాలన్నారు. సంరక్షణ చేయి వారికి ఇచ్చే కూలిలో కోత విధించబడుతుందన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు లెవల్ ప్లాంటేషన్లకు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ఇంటి నిర్మాణాలు చేపట్టిన లబ్ధిదారులకు 90రోజుల పని దినాలు కల్పించి, వారికి బిల్లులు చెల్లించేలా కృషి చేయాలని అన్నారు. గ్రామాల్లో గృహాలు మంజూరైన లబ్ధిదారులకు హౌసింగ్ అధికారులు ఇచ్చిన గృహాల జాబితా ఆధారంగా 90 రోజులు పని కల్పనకు ప్రతిపాదన తయారు చేసి మంజూరుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో చేసిన పనులకు రికార్డులు తప్పనిసరిగా ఉంచాలన్నారు. జాబ్‌కార్డు లేని వారి నుంచి ధరఖాస్తుల స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీతో పాటు టెక్నికల్ అసిస్టెంట్లు భారతి ఉన్నారు.

# మత్స్యకారుల సంక్షేమమే జగనన్న ధ్యేయం



కవిటి, ఆగష్టు18 ప్రభాతవార్త : మత్స్యకారుల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ద్యేయం అంటూ ఎపి గ్రీన్ అండ్ భ్యూటీషియన్ చైర్మన్ నర్తు రామారావు అన్నారు. ఈమేరకు గురువారం మండలం కపాస్కుద్ది పంచాయితీ సిహెచ్ కపాస్కుద్ది గ్రామములో మత్స్యకారులకు ఆయిల్ సబ్సిడీ కార్డులు అందించే కార్యక్రమము చేపట్టారు. ఈ కార్యక్రమములో సిడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఎంపిపి కడియాల పద్మ, మండలపార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, ఎంపిడిఒ సూర్యనారాయణ, సర్పంచ్ కాయిపల్లి దమయంతి భీమషేను మాజీ పిఎసిఎస్ అద్యక్షులు పులకల శ్రీరాములు, ఎంపిటిసి తడక పార్వతి, నేతలు పాతిన వెంకటరావులతోపాటు పలువురు గ్రామపెద్దలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కేన్సర్ బాధితునికి జెడ్పీటిసి ఆర్థిక సాయం



సంతబొమ్మాళి, ఆగస్టు 18 ప్రభాతవార్త : మండలంలోని వడ్డివాడ గ్రామంలో కేన్సర్‌తో బాధ పడుతున్న డీటీనాయుడికి జెడ్పీటిసి పాల వసంతరెడ్డి గురువారం 5వేలు రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈయన గత కొంత కాలంగా నోటి కేన్సర్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు. అప్పట్లో ఆపరేషన్ ఖర్చులు కోసం 10వేలు సాయం అందించిన జెడ్పీటిసి మరల 5వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఇంకా మీ వైద్య కోసం ఏమైనా అవసరం అయితే సాయం చేస్తానని ఈ సందర్భంగా బాధితునికి జెడ్పీటిసి భరోసా ఇచ్చారు.